విశాలాంధ్ర
ఆదివారం 14, మే 2023

జగనన్న విద్యా కానుక గోదాములను పర్యవేక్షించాలి

విశాలాంధ్ర-కనిగిరి : జగనన్న విద్యా కానుక గోదాములను విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాల సంచాలకులు కె. రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం కనిగిరి, వెలిగండ్ల మండలాల జేవికే గోదాములను ఆయన పరిశీలించారు. పాఠ్యపుస్తకాలను తరగతుల వారీగా, టైటిల్లవారీగా సర్దుకోవాలని పంపిణీ సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చొరవ చూపాలన్నారు. బూట్లు, బ్యాగులు, నోటు పుస్తకాలు తరగతుల వారీగా వేరువేరు గదుల్లో సర్దుకోవాలి అన్నారు. రవీంద్రనాథ్ రెడ్డితోపాటు కనిగిరి ఎంఈఓ జె. ప్రసాద్‌రావు, వెలిగండ్ల ఎంఈఓ దాసు ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు రాజాల కొండారెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

మంత్రి సురేష్‌ను కలసిన డీఎస్పీ వీరరాఘవరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం సబ్ డివిజన్ డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జి.వీరరాఘవరెడ్డి శని వారం మంత్రి కార్యా లయంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఏ.సురేష్‌ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందజేయడం జరిగింది.

బాధ్యతాయుతంగా పనిచేసిన వారికి గుర్తింపు

విశాలాంధ్ర-తాళ్లూరు : బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు విశేష సేవలు అందించిన వారికి గుర్తింపు లభిస్తుందని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కే సంజీవరావు అన్నారు. మండలంలోని బొద్ది కూరపాడు గ్రామంలో గల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో పనిచేసి పదోన్నతిపై వివిధ చోట్లకు బదిలీపై వెళుతున్న ముగ్గురు బ్యాంకు సిబ్బందిని శనివారం బ్యాంకు ఆవరణలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కే సంజీవరావు మాట్లాడుతూ బొద్ది కూరపాడు ప్రగతి గ్రామీణ బ్యాంకులో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఫీల్డ్ ఆఫీసర్ జి కృష్ణవంశీ, క్యాషియర్ సాయి శరత్, క్లర్క్ బి నాగబాబు తదితరులు ఖాతాదారులకు చక్కని సేవలు అందించారని వారు సేవలు మరువలేనివని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో అత్యధిక వడ్డీని అందిస్తూ ఖాతాదారులకు విశేష సేవలు అందిస్తున్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ 2023- 24 ఆర్థిక సంవత్సరంలో 73.19 కోట్ల రూపాయలతో ఖాతాదారులకు సేవలు అందించడానికి సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. పదోన్నతి పై ఇతర శాఖలకు వెళుతున్న జీ కృష్ణవంశీ, సాయి శరత్, బి.నాగబాబులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎస్ అంజిరెడ్డి, ఒంగోలు అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ శర్మ, అసిస్టెంట్ మేనేజర్ సాయి లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

అభయాంజనేయ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు గ్రామపంచాయతీలోని గ్రామంలో వెలసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వార్షికోత్సవ ఆదివారము నుండి మంగళవారం వరకు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. స్వామివారి జన్మదిన సందర్భంగా నేటి ఉదయం నుండి అభిషేకాలు పూజలు జరుగుతాయని రాత్రికి కోలాట ప్రదర్శన సోమవారం గబిడి దేవతలకు పూజలు సీతాలమ్మ వారికి పూజలు సాయంత్ర సమయంలో విగ్రహాల గ్రామోత్సవం మంగళవారం శాంతి హోమం మధ్యాహ్నం నుండి రాత్రి 11 గంటల వరకు అన్నదాన కార్యక్రమం అనంతరం ఒక కోలాటం ఒక విద్యుత్ ప్రభను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

డీఎస్పీ అశోక వర్ధన్‌ను కలిసిన తాళ్లూరు ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి నూతన డిఎస్పి అశోకవర్ధన్‌ను శనివారం ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి తదితర ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన డిఎస్పీగా ఇటీవల విధుల్లో చేరిన అశోకవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడంతో పాటు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, దర్శి మున్సిపల్ కౌన్సిలర్ వీసీ రెడ్డి, బెల్లంకొండవారిపాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన రెడ్డి సంఘం ప్రతినిధులు

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం డిఎస్పి వీర రాఘవరెడ్డిని రెడ్డి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీని కలిసిన వారిలో రెడ్డి సంఘం నాయకులు తిరుమలరెడ్డి రామిరెడ్డి, కుందూరు రమణారెడ్డి, వెన్న వెంకట్‌రెడ్డి, చిట్టిరెడ్డి నరసింహారెడ్డి, కుందూరు మల్లారెడ్డి, కందుల బలరాం రెడ్డి, గుంటక భాస్కర్‌రెడ్డి, సాదుల యోగిరెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, కొమ్మిరెడ్డి రామకృష్ణారెడ్డి, మరియు రెడ్డి సంఘం ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

తాటిముంజలకు గిరాకీ

తాటికాయలు కొడుతున్న యువకుడు

తీసిన తాటి ముంజలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : వేసవి సీజన్లో లభించే తాటి ముంజలకు గిరాకీ బాగుంటోంది. మామిడి పండ్లు తర్వాత వేసవిలో అందరూ ఇష్టపడేవి తాటి ముంజలు, ఈ తాటి ముంజల వలన గ్రామీణ ప్రాంతాలలో ఎంతోమంది మహిళలు పురుషులకు జీవనోపాధి లభిస్తోంది. ముఖ్యంగా తాటి ముంజలను విక్రయించేందుకు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వస్తుంటారు. మండలంలో పక్క గ్రామాలైన నాయుడుపాలెం, తమ్మలూరు, ఉమామహేశ్వరపురం, పూరిమెట్ల, గ్రామాల నుండి తాటికాయలు తీసుకువచ్చి తాటి ముంజలు తీసి విక్రయిస్తుంటారు. గీత కార్మికులు తమ జీవ నాన్ని ఎండాకాలంలో తాటి ముంజలు అమ్ముతూ సాగిస్తుంటారు. సాయంకాలం సమయంలో తాటి చెట్ల నుండి తాటికాయలు గెలలు గెలలుగా కోస్తారు.

వేకువ జామున ఆ కాయలను కోసి లోపల ఉన్న తాటి ముంజలను తీసి చిన్న గంపల్లో నింపుకొని వీధి వీధి తిరుగుతూ అమ్ముకోవడం కనిపిస్తోంది. ఒక కాయను పది రూపాయల నుండి 15 రూపాయల వరకు అమ్ముతూ ఉంటారు. ఒక ముంజ ఐదు రూపాయల నుండి ఆరు రూపాయల వరకు ధర పలుకుతోంది. ఒక డజను ముంజలు 45 రూపాయల నుండి 60 రూపాయల వరకు విక్రయిస్తుంటారు. తాటి ముంజలు అంటే చిన్నారుల నుండి పెద్దల వరకు ఎంతో ఇష్టంగా తింటారు. తాటి ముంజలలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వలన ఇవి శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయి. ఉష్ణ తాపాన్ని తగ్గించి శరీర వేడిని క్రమ పరుస్తాయి. తాటి ముంజల ధరలు కూడా పెరిగి సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోతున్నాయి.

రంగుల ఆర్ట్ గ్యాలరీలో ఘనంగా మదర్స్‌డే

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక మాంగమూరు రోడ్డులోని రంగుల ఆర్ట్ గ్యాలరీలో మాతృ దినోత్సవ సందర్భంగా వేడుకలు నిర్వహించారు. సమ్మర్ క్యాంపులో చిత్రకళ, ఇతర కళలపై శిక్షణ పొందుతున్న విద్యార్థిని, విద్యార్థులతో కేక్ కటింగ్ కార్యక్రమం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలు వారి తల్లులకు కేక్ తినిపించి, మదర్స్ డే సందర్భం గా ప్రత్యేకంగా గ్రీటింగ్స్ ని బహుమానంగా అందజేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న రంగుల ఆర్ట్ గ్యాలరీ నిర్వాహకులు రంగుల సంధ్యకు విద్యార్థులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

చిల్డ్రన్స్ వన్డే రిట్రీట్

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులో నూతన యెరూషలేము ప్రార్థన మందిర ఆవరణంలో చిల్డ్రన్స్ వన్డే రిట్రీట్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా గుంటూరు నుండి చిల్డ్రన్స్ మధ్య పరిచర్య చేసే ఆత్మీయులు వచ్చి ఆత్మీయ బోధన చేశారు. ఈ ఆత్మీయ బోధన వలన మంచి నడవడికను నేర్చుకొనుటకు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రేమ దయ మంచితనం కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు చర్చిల చిన్నారులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు వేసిన స్కిట్లు ఎంతో ఆకర్షించాయి.

మనోజ్ చిత్రపటానికి నివాళులు

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని అరుంధతి నగర్‌లో ఇటీవల మరణించిన టిడిపి నాయకుడు కొమ్ము మనోజ్ మృతి చెందడంతో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కామని విజయ్ కుమార్ మనోజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, రైతు సంఘం నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ శతాబ్ది పురస్కారం ప్రదానం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : శక పురుషుని శతాబ్ది ఉత్సవ కమిటీ తెనాలి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవవాలలో ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును ఎన్టీఆర్ శతాబ్ది పురస్కారంతో సత్కరించారు. శనివారం తెనాలిలోని దేశభక్తుని బాపేశ్వరరావు మెమోరియల్ పెన్షనర్స్ ఏ.సి అసోసియేషన్ హాలులో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అంద చేశారు. నిర్వహించిన సభలో అన్నగా సినిమాలలో ఎన్టీఆర్ నటించిన పాత్రలపై పొన్నూరు శ్రీనివాస్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శక పురుషుని శతాబ్ది ఉత్సవ కమిటీ సభ్యులు అయినాల మల్లీశ్వరరావు, ఆళ్ల వెంకటేశ్వర్లు, ఎల్.భీమేశ్వర ప్రసాద్, ఎన్టీఆర్ జగన్, బేరిశెట్టి భాస్కర్, ముప్పనేని మాధవరావు, బెల్లంకొండ వెంకట్, ముళ్ళపూడి వెంకట్ పాల్గొన్నట్లు తెలిపారు.

ధ్వజ స్థంభం ప్రతిష్ఠలో పనబాక

విశాలాంధ్ర- బాపట్ల రూరల్ : సూర్యలంక సముద్ర తీరంలో రాతి శిల్పాలతో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ గణపతి అన్నపూర్ణ సమేత శ్రీ తారకేశ్వర స్వామి దేవస్థానం వద్ద జరిగిన నందీశ్వర ధ్వజస్తంభం ప్రతిష్ఠపన మహోత్సవంలో మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

బాల్యవివాహాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-చీమకుర్తి : చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం వలన పుట్టబోయే బిడ్డకు తల్లికి జరుగుతున్న ఇబ్బందులు గురించి అవగాహన కొరకు గోనుగుంట గ్రామంలోని విలేజ్ క్లినిక్ నందు బాల్యవాహలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆఫీసర్ చిత్రవర్మ మాట్లాడుతూ చిన్న వయసులోనే పెళ్లి చేసుకునే గర్భం ధరించడం వలన బిడ్డ సరిగా ఎదుగుతున్న లేక మరణాలతో పొందడం లేదా అంగవైకల్యంతో జరుగుతుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అమ్మవారిపాలెం సర్పంచ్ రవి మాట్లాడుతూ షట్టరించే నేరం కాబట్టి అందరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయమ్మ ఆశా వర్కర్ సుశీల గ్రామస్తులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని కొమ్మవరం గ్రామానికి చెందిన వైసిపి పార్టీ కార్యకర్త మేకల సుబ్బారెడ్డి వెంకట రాధా దంపతుల కుమార్తె మౌనిక వివాహ కార్యక్రమానికి దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శనివారం హాజరైనారు. మేకల సుబ్బారెడ్డి వెంకట రాధా కుమార్తె మౌనిక వివాహ కార్యక్రమానికి హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ మండల కన్వీనర్ సూది దేవర అంజయ్య, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ బంక రమణమ్మ నాగిరెడ్డి, పసుపుగల్లు మాజీ సర్పంచ్ చింతా శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు గాదే నాసర్‌రెడ్డి, ఆదర్శ పాఠశాల చైర్మన్ బిజ్జం సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం

విశాలాంధ్ర-చీమకుర్తి : పుస్తకాల పఠనం ద్వారానే విద్యార్థిని విద్యార్థులకు జ్ఞానాన్ని పెంపొందించుకోగలరని ఉపాధ్యాయులు ప్రతాప్ అన్నారు. చీమకుర్తి విద్యార్థినీ విద్యార్థులకు వేసవి ఉచిత శిక్షణ తరగతులకు హాజరైన విద్యార్థులకు పుస్తకాల అందించి చదివిన అనంతరం తిరిగి చెప్పించడం జరిగింది. తదుపరి స్పోకెన్ ఇంగ్లీష్ గ్రామర్ విద్యార్థులకునేర్పించారు. అనంతరం విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించి విజేతలకు ఉపాధ్యాయులు నరేంద్ర కుమార్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డిని పరామర్శించిన బూచేపల్లి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఈదర గ్రామ సర్పంచ్ వంగల పద్మావతి శ్రీనివాస్‌రెడ్డిని దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శనివారం పరామర్శించారు. శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద ఉంటున్నాడు. సమాచారం తెలుసుకున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఈదరవెల్లి శ్రీనివాస్‌రెడ్డిని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. యోగక్షేమాల గురించి ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసిపి మండల కన్వీనర్ సూది దేవర అంజయ్య, మాజీ సర్పంచ్ చింత శ్రీనివాస్‌రెడ్డి, ఆదర్శ పాఠశాల చైర్మన్ బిజ్జం సుబ్బారెడ్డి, అబ్బనీ అంజిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల పెన్నిధి మన ముఖ్యమంత్రి

ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు

విశాలాంధ్ర-చీమకుర్తి : ఏ రాష్ట్రంలో అమలు గాని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని, ప్రజలంతా ఆనందంగా ఉన్నారని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. పట్టణంలోని మూడవ వార్డు నందు గడపగడపకు మన ప్రభుత్వం ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం ప్రారంభించి 365 రోజులు పూర్తయిన సందర్భంగా కేకును కట్ చేశారు. అనంతరం ఇంటిఇంటికి తిరుగుతూ లబ్ధిదారులు పొందిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చల్ల అంకులు, కౌన్సిలర్లు భీమన్న వెంకట్రావు, సోమా శేషాద్రి మండల పరిషత్ అధ్యక్షులు యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, సంతనూతలపాడు పార్టీ కన్వీనర్ దుంప చెంచిరెడ్డి, చీమకుర్తి పార్టీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి కమిషనర్ ఫజులల్లా సచివాలయం సిబ్బంది పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తిరుమలనాధ స్వామి పంచామృత అభిషేక పూజలో ముత్యాల

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని పురాతన ప్రసిద్ధి గాంచిన శ్రీ తిరుమలనాధ స్వామి ఆలయం నందు శనివారం జరిగిన పంచా మృతాభిషేక కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మండలం లోని అయ్యలూరి వారిపల్లి సమీపంలో ఉన్న అతి పురాతన ప్రాచీనమైన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిగా వెలుగొందుతున్న శ్రీ తిరుమల నాధ స్వామి ఆలయంలో శనివారం వైబవంగా అభిషేక కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వధూవరులకు 'ఉగ్ర' ఆశీర్వాదం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోమటిగుంట్ల గ్రామంలో శనివారం జరిగిన పసుపులేటి వారి వివాహ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆశీర్వదించిన వారిలో ఒంగోలు పార్లమెంట్ పార్టీ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా, టీడీపీ నాయకులు బొల్లా నరసింహం చౌదరి, పసుపులేటి గురుకృష్ణ, రావుల సూరి, చౌదరి, సంగిశెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అభ్యసించేందుకై దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 15 చివరి తేదీ అని ఎంఈఓ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం పేద విద్యార్థులకు వరమనీ, బిపిఎల్ కుటుంబాలు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియ చేస్తున్నామన్నారు. విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1)సి ప్రకారం అన్ని ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో 1వ తరగతిలో 25 శాతం సీట్లను బిపిఎల్ (దారిద్య రేఖకు దిగువ) కుటుంబాలకు ఉచితంగా కేటాయింపు చేస్తారు. విద్యాహక్కు చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులు 10వ తరగతి వరకు విద్యాభ్యాసాన్ని ఉచితంగా కొనసాగించవచ్చు. దరఖాస్తు చేసేందుకు ఈ నెల 15 చివరి తేది అనీ, అర్హులైన వారందరూ రేపటిలోగా దరఖాస్తు చేసుకోవాలి. వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు మీ సచివాలయం పరిధిలోని అర్హులైన కుటుంబాలకు వలంటీర్ల ద్వారా విషయాన్ని తెలియజేశారు.

అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్న అధికారులు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం రెడ్డిచర్ల గ్రామ చెరువులో శనివారం గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. సమాచారాన్ని అందుకున్న రెవెన్యూ అధికారులు హుటా హుటిన అక్కడికి చేరుకొని అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్నారు. ఆరు ట్రాక్టర్లను వారి ఆధీనంలోకి తీసుకున్నారు. అధికారులు వస్తున్నారన్న సమాచారంతో మరికొన్ని ట్రాక్టర్లతో కొందరు పరారయ్యారు. ఈ సంఘటనపై మరింత సమాచారం తెలియవలసి ఉంది.

రేపు టీడీపీ సమావేశం

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ నెల 15వ తేదీ సోమ వారం టీడీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు కామని విజయకుమార్ శనివారం ఒక ప్రకటలో తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గ స్థాయిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేంద్రారెడ్డి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు. చట్టం దృష్టిలో అందరు సమానమని, చిన్న చిన్న విషయాలకు గొడవపడి కోర్టుల చుట్టూ తిరిగి మీ సమయాన్ని, డబ్బును దుబారా చేసుకోవద్దని, చిన్న, చిన్న గొడవలు గ్రామంలోని పెద్ద మనుషుల దగ్గర పరిష్కరించుకుంటే మీరు కోర్టల చుట్టూ, పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగే అవకాశం ఉండదని తెలిపారు. జడ్జి దేవేంద్రా రెడ్డి కక్షి దారులకు హిందు సక్సేషన్ యాక్ట్ గురించి,ఆస్తి హక్కులలో స్త్రీల వాటా గురించి, ఉచిత న్యాయం, న్యాయ సహాయం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ, 2క్లాస్ మేజిస్ట్రేట్ టి.శ్రీనివాసులు, బార్ ప్రెసిడెంట్ యస్.కె.యాసిన్ బాషా, ఏ.జి.పి.వి.వెంకటరామిరెడ్డి, న్యాయ వాదులు ఎం.పిచ్చయ్య, కె.సత్య సులోచన, రంగారెడ్డి, రంగ కుమార్, ఆనంద్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూదనరావు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 548 కేసులు, సివిల్ కేసులు 5కు 2 లక్షల 12 వేలు 400 రూపా యలు, పెట్టికేసులు 417కు 76,600, క్రిమినల్ కేసులు, 59,అడ్మిషన్స్ 64కు 17840 చెక్ బౌన్స్ 3 కేసులకు 2 లక్షల 60 వేల రూపాయలు ముట్టినట్లు తెలిపారు.

1వ తరగతిలో ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-కురిచేడు : ప్రైవేటు పాఠశాలలలో ఉచిత విద్యను అభ్యసించేందుకు దరఖాస్తులు ఈ నెల 15వ తారీకు లోపు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి వస్త్రం నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం పేద విద్యార్థులకు వరమని బిపిఎల్ కుటుంబాలు ప్రైవేట్ పాఠశాలలో విశిత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వము కల్పించిన ఈ అవకాశమును అంది పుచ్చుకోవాలని తెలిపారు. విద్యా హక్కు చట్ట ప్రకారం కురిసేడు లో ఉన్న ఆరు ప్రైవేటు పాఠశాలలో 60 సీట్ల ఉన్నాయని ఈ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు 25 శాతం ఉచిత విద్యను అభ్య సించవచ్చని తెలిపారు.

పుస్తక పఠనంతో జ్ఞానభివృద్ధి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : పుస్తక పఠనంతో జ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చని గ్రంథపాలకుడు పీవీ సుబ్బారెడ్డి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో శనివారం విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, కథలు చెప్పించడం, రాపించడం, చదివించడం తదితర అంశాలను నేర్పించడం జరిగింది. జూన్ 11 వరకు జరిగే ఈ వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు 31మంది విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-పామూరు : హెచ్ఎం పాడు మండలం నందనవనం గ్రామంలో వెలసియున్న శ్రీ అద్దంకి నాంచారమ్మ మరియు శ్రీ నాగ పరివార సమేత పోలేరమ్మ స్వామి వార్ల ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా దేవస్థానం నందు ఆకుపాటి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఆకుపాటి రమణయ్య మరియు ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ ని ఘనంగా ఆలయ మర్యాదలతో అర్చకులు వేదమంత్రాలతో సత్కరించారు. దేవస్థానం వద్ద మూడురోజులు జరుగును. ఈ అన్నదాన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు పామూరు పట్టణ వాస్తవ్యులు, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుపాటి రమణయ్య దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని దేవస్థానం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రావణి వెంకటేశ్వర్లు, సూరిశెట్టి పెద కొండయ్య, పెంచికల రామకృష్ణ, శ్రావణి వెంకటనారాయణ, కావేటి సత్యం, సూరిశెట్టి వెంకట శివన్నారాయణ, ఆకుపాటి శ్రీనివాసులు, పెన్నా గురవయ్య, పెంచికల కృష్ణమూర్తి, కావేటి నారాయణ తదితర గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో దారపనేని



విశాలాంధ్ర-పామూరు : రెడ్డి బత్తిని వెంకటేశ్వర్లు, రమణమ్మ దంపతుల మనవరాలు రెడ్డి బత్తిని అంకయ్య (లేటు), అరుణ దంపతుల కుమార్తె అపర్ణ, హైదరాబాదు కొండాపురం వాస్తవ్యులు కుదరవల్లి భువన శంకర్, ఇందిర దంపతుల కుమారుడు నాగ సాయిల రిసెప్షన్ వేడుకలు శుక్రవారం రాత్రి 10 గంటలకు హైదరాబాదులోని స్వాగత్ గ్రాండ్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో పామూరు ఆదిత్య కాలేజీల కరస్పాండెంట్ గద్దం వెంకటరత్నం, గండిపాలెం రిజర్వాయర్ మాజీ చైర్మన్ సుంకర సత్యం, రెడ్డి బత్తిని కుటుంబ సభ్యులు, కుదరవల్లి వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కంభం : ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అభ్యసించేందుకై దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 15 చివరి తేదీ అని ఎంఈఓ బి.మాల్యాద్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం పేద విద్యార్థులకు వరమనీ, బిపిఎల్ కుటుంబాలు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1)సి ప్రకారం అన్ని ప్రైవేటు యాజమాన్య పాఠశా లల్లో 1వ తరగతిలో 25 శాతం సీట్లను బిపిఎల్ (దారిద్ర్య రేఖకు దిగువ) కుటుంబాలకు ఉచితంగా కేటాయింపు చేసినట్లు తెలిపారు. విద్యాహక్కు చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులు 10వ తరగతి వరకు విద్యాభ్యాసాన్ని ఉచితంగా కొనసాగించవచ్చని అన్నారు. దరఖాస్తు చేసేందుకు ఈ నెల 15 చివరి తేదీ అనీ, అర్హులైన వారందరూ రేపటిలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు మీ సచివాలయం పరిధిలోని అర్హులైన కుటుంబాలకు వలంటీర్ల ద్వారా విషయాన్ని తెలియజేసి విద్యాహక్కు చట్టంలోని అవకాశాలపై అవగాహన కల్గించి అందరితో దరఖాస్తు చేయించేలా చూడాలన్నారు.

లక్కీరెడ్డి వారి వివాహ వేడుకల్లో చింతలచెరువు



విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలంలో తాళ్లూరు పంచాయతీలోని ఎనిమిరెడ్డిపల్లిలో శనివారం లక్కిరెడ్డి వారి వివాహ వేడుకల్లో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్య నారా యణరెడ్డి పాల్గొని వరుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మాజీ సర్పంచ్ మూలే మాల కొండారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు రహీం, తురకపల్లి సర్పంచ్ రవీంద్రారెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాలరెడ్డి, పలుకూరి కోటిరెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు.

జగన్‌పై పోరుబాటకు సిద్ధం కావాలి

– టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజి

విశాలాంధ్ర-ఒంగోలు : బీసీల ద్రోహి జగన్‌పై పోరుబాటకు బిసిలు సిద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో టిడిపి బిసి సెల్ నాయకులు, బిసి సాధికారత కన్వీనర్ల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ నూకసాని బాలాజీ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో అత్యంత తీవ్రంగా నష్టపోయింది, దగాకు, అణచివేతకు గురైంది బీసీలే, ఎంతో మహోన్నత లక్ష్యం కలిగిన సబ్ ప్లాన్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. బీసీల కోసం ఖర్చు చేయాల్సిన రూ.75 వేల కోట్లను దారి మళ్లించి ఆర్థికంగా అణగదొక్కారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు కూడా రాణించాలి, రాజకీయంగా ఎదగాలనే లక్ష్యంతో అన్న ఎన్టీఆర్, చంద్రన్న కల్పించిన 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించారు. 16,800 పదవులు దూరం చేశారన్నారు. చంద్రన్న హయాంలో కార్పొరేషన్లు అంటే స్వయం ఉపాధి రుణాలు అందించే వ్యవస్థగా ఉండేది. నేడు, 56 కార్పొరేషన్లు పెట్టానని జగన్ రెడ్డి చెప్పుకోవడం తప్పితే, ఒక్క కార్పొరేషన్ ఛైర్మన్ అయినా కూర్చోడానికి ఆఫీసు ఉందా? నాలుగేళ్లలో ఒక్క యూనిట్ రుణమిచ్చారా అని ప్రశ్నించారు. నామినేటెడ్ పదవుల్లోనూ తీరని అన్యాయం చేశాడన్నారు. ఈ నెల 18 నుండి 22 వరకు జగన్ రెడ్డి అరాచకాలపై బీసీలందరినీ ఏకం చేస్తూ పోరుబాటకు పిలుపునిచ్చాం. జగన్ రెడ్డిని గద్దె దించి బీసీ బాంధవుడైన చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటామని బిసి నేతలు స్పష్టం చేశారు.ప్రకాశం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన బీసీ సదస్సు కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డా.నూకసాని బాలాజీ, ఉపాధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య, స్టేట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు మురబోయిన గంగరాజు యాదవ్, ఒంగోలు పార్లమెంట్ బీసీ సెల్ కోఆర్డినేటర్ గంపా అనిల్ కుమార్, స్టేట్ యాదవ సాధికార సభ్యులు పీవీ రమణ యాదవ్, బి నారాయణస్వామి, పిల్లుట్ల సుధాకర్, స్టేట్ బీసీ సెల్ కార్యదర్శి ఆవుల శ్రీను, సాధికార అన్నపురెడ్డి సుధాకర్, దూదేకుల సాధికార కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్వలి, విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు పులివర్తి సాయిబాబా, మేదర సాధికార వీర నరసింహస్వామి, నాయి బ్రాహ్మణ సాధికార సభ్యులు పాలూరి సత్యం, వడ్డెర సాధికార సమితి సభ్యులు పల్లెపు కోటేశ్వరరావు, వడ్డెర సాధికార కన్వీనర్ బత్తుల వెంకటరత్నం, బిసి పార్లమెంట్ కమిటీ సభ్యులు, కందిర నాసరయ్య, ముప్ప శివ, గుంటూరి రవి, పథకమూరి రమేష్, కాకర్ల నాగరాజు, పురిమెట్ల ఎల్లయ్య, టీ లక్ష్మీనారాయణ, నిడమానూరి హనుమంతరావు, కనిగిరి బీసీ సెల్ అధ్యక్షులు ఎస్కే మౌలాలి పులిమి ఎల్లయ్య పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య దరఖాస్తుకు 15 చివరి తేదీ

విశాలాంధ్ర-కోమరోలు : ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అభ్యసించేందుకై దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 15 చివరి తేదీ అని ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం పేద విద్యార్థులకు వరమనీ, బిపిఎల్ కుటుంబాలు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1)సి ప్రకారం అన్ని ప్రైవేటు యాజమాన్య పాఠశా లల్లో 1వ తరగతిలో 25 శాతం సీట్లను బిపిఎల్ (దారిద్య రేఖకు దిగువ) కుటుంబాలకు ఉచితంగా కేటాయింపు చేసినట్లు తెలిపారు. విద్యాహక్కు చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులు 10వ తరగతి వరకు విద్యాభ్యాసాన్ని ఉచితంగా కొనసాగించవచ్చని అన్నారు. దరఖాస్తు చేసేందుకు ఈ నెల 15 చివరి తేదీ అనీ, అర్హులైన వారందరూ రేపటిలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బాలిక ఆత్మహత్య

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మనస్థాపంతో బాలిక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గొట్లగట్టు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు గొట్లగట్టు గ్రామానికి చెందిన మంత్రి చిన్న బాలయ్య రమణమ్మల కుమార్తె సుభాషిని (17) అనే బాలిక ఇటీవల కనపడకుండా వెళ్లిపోయిందని పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. బంధువులు బాలికను తీసుకుని వచ్చిన నేపథ్యంలో మనస్థాపం చెందిన బాలిక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం తెలుసుకున్న దర్శి డిఎస్పి అశోక్‌వర్ధన్‌రెడ్డి పొదిలి సిఐ రాఘవేంద్రల పర్యవేక్షణలో కొనకనమిట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పొన్నలూరు : వేసవికాలం దృష్ట్యా మండలంలోని కె.అగ్రహారం బస్టాండ్ సెంటర్ నందు చెరువుకొమ్ము పాలెం గ్రామస్తులు, వైసిపి నాయకులు చలివేంద్రాన్ని శనివారం వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, అగ్రహారం సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో జనసేన పొత్తు ఖాయం

విశాలాంధ్ర- సంతమాగులూరు : జనసేన పార్టీ రాష్ట్ర స్థాయిలో అన్ని మండలాల అధ్యక్షులతో సమీక్ష సమావేశం శుక్రవారం రాత్రి మంగళగిరి పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సమా వేశంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరై ప్రసంగించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి చల్లా వెంకట కృష్ణారావు, అద్దంకి ఇంఛార్జి కంచర్ల శ్రీకృష్ణ ఆధ్వర్యంలో ఐదు మండలాల జనసేన కన్వీనర్లు పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇతర పార్టీలతో జనసేన పొత్తు ఉంటుందని పవన్ కళ్యాణ్ కన్వీనర్లకు స్పష్టం చేశారు. సీఎం అభ్యర్థి ఎవరనేది ఎన్నికల తర్వాత బలబలాలను దృష్టిలో పెట్టుకొని ప్రకటించడం జరుగుతుందన్నారు. మండల స్థాయి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయాలని దిశానిర్దేశం చేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ సంతమాగులూరు మండల అధ్యక్షుడు గాదె రామాంజనేయులు, బల్లికురవ మూరగొండి రామకోటేశ్వరరావు, కొరిశపాడు పొట్టి నరసింహం పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ ప్రజలకు వరం

విశాలాంధ్ర- కొరిశపాడు : ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ ద్వారా ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని ప్రాసంగులపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అనీష్ అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్‌లో పరీక్షలకు, మందులకు ఎక్కువ డబ్బులు ఖర్చు ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రజలకు తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే దిశగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.

జీవో 1 రద్దు వైసీపీకి చెంపపెట్టు

విశాలాంధ్ర- బాపట్ల టౌన్ : రాష్ట్రంలో జీవో నెం.1 రద్దు చేయడం వైసీపీకి చెంపపెట్టు అని మాజీ కేంద్రమంత్రి తెలుగుదేశం నాయకురాలు పనబాక లక్ష్మి, బాపట్ల ఇన్చార్జి వేగేశన నరేంద్రవర్మ రాజులు పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇరువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మీటింగ్‌లను చూసి వస్తున్న అభిమానం చూసి వైసిపి నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తట్టుకోలేక భయపడి జీవో నెం.1 తీసుకువచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు ఒకటి కూడా లేకుండా, తాడేపల్లి నివాసంలో కూర్చొని బటన్ నొక్కడం కాదని ఎద్దేవ చేశారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే దళితులకు చేసిన మేలేంటో తెలియ పరచాలని సూచించారు.

సంవత్సర కాలం పూర్తి చేసుకున్న 'గడపగడపకు మన ప్రభుత్వం'

టీజేఆర్ సుధాకర్ బాబుకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-చీమకుర్తి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారభించి సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా పలువురు నాయకులు టీజేఆర్ సుధాకర్ బాబుకు అభినందనలు తెలియజేశారు. గత ఏడాది మే 13వ తేదీన నాలుగులపాడు మండలం తిమ్మసముద్రం గ్రామంలోని సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 67 సచివాలయాలలో 62 వేలకు పైగా గడపలను తిరిగి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు తెలియజేస్తూ నియోజక వర్గంలోని 90 శాతం గ్రామాలు సచివాలయ పరిధిలో ప్రతి గడప గడపను సందర్శించి ప్రతి ఒక్కరుని ఆప్యాయతగా పలకరిస్తూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని, అదేవిధంగా మరలా మీరు ఎమ్మెల్యేగా సంతనూతలపాడు నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలవాలని కోరు కుంటున్నామని చీమకుర్తి పట్టణంలోమూడవ వార్డు నందు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉన్న ఎమ్మెల్యే టిజేఆర్ సుధాకర్ బాబును సంతనూతలపాడు కన్వీనర్ దుంప చెంచురెడ్డి, ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు ఎంద్రపాటి చంద్రశేఖర్ రాపర్ల అర్జున్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ సంస్థ డైరెక్టర్ నారా విజయలక్ష్మి శాలువాలు కప్పి పూలదండలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.

15న దూబగుంటకు పాదయాత్ర

– పువ్వాడి, బొల్ల

విశాలాంధ్ర-పామూరు : మాజీ మంత్రి నారా లోకేష్ బాబు తలపెట్టిన యువగళం పాదయాత్ర 100 రోజుకు చేరుతున్న సందర్భంగా ఈ నెల 15వ తేదీన టిడిపి మండల కార్యాలయం నుండి దూబగుంట వరకు మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్ల నరసింహారావు చౌదరి (బి ఎన్ సి)లు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం లో దూబగుంట వద్ద కేంద్ర మాజీ రాష్ట్రపతి ఏపీజే అబుల్ కలాం పేరుతో కేంద్ర ప్రభుత్వం ట్రిబుల్ ఐటీని మంజూరు చేసింది. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. తదుపరి 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ట్రిబుల్ ఐటీ ని నిర్మించకపోగా శంకుస్థాపన ను కూడా ధ్వంసం చేసింది. నియోజకవర్గ పాలకులు కూడా ఈ విషయంపై నోరు మెదపడం లేదు. నారా చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసిన ట్రిబుల్ ఐటీ ఏమైందిని వైసీపీ పాలకలను ప్రశ్నిస్తూ ఈ నెల 15వ తేదీన పెద్ద ఎత్తున చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు లు పిలుపునిచ్చారు. శనివారం కనిగిరి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దూబ గుంట వద్దకు చేరుకొని చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన ట్రిబుల్ ఐటీ ప్రదేశమును పరిశీలించారు. కార్యక్రమంలో అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు శంకుస్థాపన చేసిన ఏపీజే కలాం ట్రిబుల్ ఐటీ ప్రదేశమును పరిశీలిస్తున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

కర్ణాటక కాంగ్రెస్ గెలుపు దేశాభివృద్ధికి నాంది

– కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాశం

విశాలాంధ్ర-ఒంగోలు : కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఎన్నికలలో ఘన విజయం సాధించడం దేశానికి చారిత్రాత్మక మలుపు తిప్పడానికి నాంది పలికిందని పిసిసి ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో తన సొంత కార్యాలయంలో కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం హాజరై దేశ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని ఏఐసిసిఅధ్యక్షులు మల్లికార్జున కార్గే ఆధ్వర్యంలో యువ నాయకులు రాహుల్ గాంధీ నేతృత్వంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అధికారంలోకి రాబోతుందని భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అయి ప్రజల ఆర్థిక కష్టాలు అతి త్వరలో తీరుస్తాడని కొనియాడారు. మతతత్వ బిజెపి పార్టీని ఇంటికి పంపించడానికి దేశ ప్రజల సిద్ధంగా ఉన్నారనడానికి కర్ణాటక కాంగ్రెస్ విజయమే నిదర్శనమని తెలిపారు. కర్ణాటక కాంగ్రెస్ గెలవడం ఈ ప్రభావం తెలంగాణలో ఆంధ్రాలో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రేవంత్ రెడ్డి, గిడుగు రుద్రరాజు నేతృత్వంలో కచ్చితంగా వస్తుందని తెలిపారు. అనంతరం కర్ణాటక కాంగ్రెస్ విజయాన్ని హర్షిస్తూ శ్రీపతి ప్రకాశం కేక్ కట్ చేసి కార్యకర్తలందరికి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు మన్నం ప్రసన్న రాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నున్న ఆంజనేయులు గారు,జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్.కె రసూల్,గుమ్మడి నరసింహారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి రామరాజు కుమార్, జగన్మోహన్, డాక్టర్ శ్రీపతి సురేష్,యువజన కాంగ్రెస్ నాయకులు మోహన్, సునీల్ వర్మ ఇతర కాంగ్రెస్ నాయకులు వేడుకలలో పాల్గొన్నారు.

జిల్లా పార్టీ కార్యాలయంలో..కర్ణాటక రాష్ట్ర ఎన్నికలలో ఈరోజు కౌంటింగ్ సందర్భంగా అధికార బిజెపిని తలదన్ని కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకున్న సందర్భంలో ఒంగోలు జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఈదా సుధాకర రెడ్డి ఆదేశానుసారం జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కర్ణాటకప్రజలకు,ఎఐసిసి అధ్యక్షులు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ ,ప్రియాంకా గాంధీ లకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో మార్పు మొదలయిందని, రాబోయే 2024 పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం తథ్యమని, రాహుల్గాంధీ ప్రధాని అవ్వటం ఖాయమని తెలిపారు. రాష్ట్ర ఎస్‌సి సెల్ కో చైర్మన్ వుద్దండి మల్లికార్జున రావు, రసూల్,రాష్ట్ర పార్టీ అధికారప్రతినిధి శ్రీపతి సతీష్, డిసిసి ప్రధానకార్యదర్సులు ఆదినారాయణ రెడ్డి, సుదర్శి రవి, యూత్ కాంగ్రెస్ దాసరి రవి పాల్గొన్నారు.

ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-బేస్తవారిపేట :

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యనభ్యసించెందుకు 1వ తరగతిలో ప్రవేశం కొరకు ఈ నెల 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1)సి ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల వారికి అన్ని ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో ఉచిత విద్యను అభ్యసించెందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. 1వ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులు 10వ తరగతి వరకు విద్యాభ్యాసాన్ని ఉచితంగా కొనసాగించవచ్చని తెలిపారు. విద్యా హక్కు చట్టం పేద విద్యార్థులకు వరమని, బీపీఎల్ కుటుంబాలు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు మీ సచివాలయ పరిధిలోని అర్హులైన కుటుంబాలకు వాలంటీర్ల ద్వారా విషయాన్ని తెలియజేసి, విద్యాహక్కు చట్టంలోని అవకాశాలపై అవగాహన కల్పించి అందరితో దరఖాస్తు చేయించేలా చూడాలన్నారు.

టీడీపీతో బీసీల అభివృద్ధి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రంలో బీసీలకు అభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ అన్నారు. శనివారం ఒంగోలు లోని రాష్ట్ర బీసీ సెల్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి బీసీ సాధికార సమావేశం ఒంగోలులోని భాగ్యనగర్ టిడిపి కార్యాలయం నందు నిర్వహించారు ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరు మౌలాలి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో బీసీలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రావాలని ఆ దిశగా బీసీలందరూ ఏకతాటి పైకి వచ్చి చంద్రన్న ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కృషి చేద్దామని సమావేశంలో కోరినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నంది కనుమ బ్రహ్మయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు, మోరుబోయిన గంగరాజు యాదవ్ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కొండయ్య యాత్ర

విశాలాంధ్ర- చీరాల : లోకేష్ పాదయాత్ర వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా సోమవారం దేవాంగపూరి హైస్కూల్ నుండి గడియారస్తంభవద్ద ప్రగడ కోటయ్య విగ్రహం వరకు పాదయాత్ర చేయడం జరుగు తుందని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. యువగళం పాదయాత్ర వందరోజులు పూర్తి అవుతున్న సందర్భంగా చీరాల టీడీపీ కార్యాలయంలో మాలకొండయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మాలకొండయ్య, మాజీ మహిళ కమిషన్ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవిలు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని,ఈ పాదయాత్రలో ప్రతి యొక్క తెలుగుదేశం అభిమాని పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దేశ భవిష్యత్తును మార్చేది కాంగ్రెస్

విశాలాంధ్ర- బాపట్ల టౌన్ : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు నేతృత్వంలో శనివారం సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని పలు ప్రధాన కూడలిలో భారీ ర్యాలీ నిర్వహించి, బాణా సంచా కాల్చుతూ మిఠాయిలు పంచారు.అనంతరం శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సాగర వీరులకు సీఎం జగన్ భరోసా

- రాష్ట్రవ్యాప్తంగా రూ.123.52 కోట్లు జమ
- 1,23,519 మంది మత్స్యకారులకు లబ్ధి
- 16న నిజాంపట్నంలో కార్యక్రమం



విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : రాష్ట్రంలోని సాగర వీరులకు వైఎస్సార్ మత్స్యకార భరోసా అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం జగన్ భరోసా ఇవ్వనున్నారు. రాష్ట్రంలో తడ నుంచి ఇచ్చాపురం వరకు వెయ్యి కిలో మీటర్ల మేర తీర ప్రాంతం విస్తరించి ఉంది. ఈ తీరం వెంట సాగర కెరటాల ఘోష, ఎగిసిపడుతున్న కడలి అలల మధ్య భీతి లేకుండా సాగర సమరం చేసే మత్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయంతో సీఎం జగన్ అధికారం చేపట్టిన నాటి నుంచి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. సాగర గర్భంలో జీవనోపాధికై అనుక్షణం ప్రకృతి విసిరే సవాళ్ళను ఎదుర్కోంటూ చేపల వేటతో జీవనం సాగిస్తున్న మత్యకార కుటుంబాలకు అండగా ఉండేందుకు గత ప్రభుత్వాల కంటే మెరుగైన సంక్షేమం అందించేందుకు కృషి చేస్తున్నారు. చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలకు తగినట్టుగా మత్స్యకారుల వేట నిషేధ సమయంలో మత్యకార భరోసా పథకం క్రింద రూ.10 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఏప్రియల్ 15 నుంచి జూన్ 14 వరకు సముద్రంలో వేట నిషేధ సమ యాన్ని ప్రభుత్వం ప్రకటించింది. వేట లేని సమయంలో మత్యకారులు పడవలను, వలలను బాగు చేసుకుంటూ కాలం గడుపుతారు. వైఎస్సాఆర్ మత్యకార భరోసా క్రింద అర్హులైన ప్రతి మత్యకారునికి భరోసా అందించేందుకు ఆర్‌బికేల్లో పనిచేసే మత్యశాఖ సహాయకులు, వాలంట రీలు, సాగర మిత్రులతో కూడిన బృందంతో లబ్ధిదారు లను గుర్తించారు. మెకన్రైజ్డ్, మోటరైజ్డ్, ఆయిల్ ఇంజన్ బోట్లు నాటు పడవులతో చేపట వేట సాగిస్తూ జీవించే వారిని గుర్తించి వైఎస్సాఆర్ మత్యకార భరోసా అందిస్తు న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,23,519 మంది మత్య కారులకు ఈ నెల 16వ తేదీనా బాపట్ల జిల్లా, రేపల్లె నియోజకవర్గం, నిజాంపట్నం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి రూ.123.52 కోట్లు జమచేయనున్నారు. బాపట్ల జిల్లాలో మొత్తం 12,060 మంది లబ్దిదారులను గుర్తించారు. నిజాంపట్నం మండలంలో మత్యకార భరోసా లబ్దిదారుల మొత్తం 5065 ఉండగా, రేపల్లె మండలంలో 1824 మంది, చీరాల మండలంలో 1843 మంది, బాపట్ల మండలంలో 1369 మంది, చినగంజాం మండలంలో 983 మంది, వేటపాలెం మండలంలో 976 మంది మత్య కారులకు వైయస్ఆర్ మత్యకార భరోసాకు అందించనున్నారు. ఆక్వారంగ అభివృద్ధితోనే మత్యకారుల అభివృద్ధి సాధ్యమని భావించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మత్స్యకారుల అభ్యున్నతిపై దృష్టిసారించారు. రూ.1510 కోట్లతో రాష్ట్రంలో 4 ఫిషింగ్ హార్బర్‌లు, 25 ఆక్వాహబ్‌ల నిర్మాణం చేపట్టి మత్యకారుల అభివృద్ధికి కృషి చేశారు. డీజిల్‌పై సబ్సిడీని గతంలో ఉన్న రూ 6 సబ్సిడీని, రూ 9 పెంచి మత్యకారులకు ఆర్థిక భారం తగ్గించారు. మత్యకారులు వేట సమయంలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షల రూపాయల వరకు ఉన్న భీమా సదుపాయాన్ని రూ. 10 లక్షలకు పెంచారు.